క్లుప్తంగా

సీఐగా వెంకటరత్నం



పరకాల: పరకాల సీఐగా వెంకటరత్నం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో నలుగురు సీఐలతో పాటు 17 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. పరకాలలో పనిచేసిన పి.కిషన్‌ను వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు(వీఆర్)కు బదిలీ చేసి ఆయన స్థానంలో వీఆర్ నుంచి వెంకటరత్నంను పరకాలకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బందితో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

వెదజల్లే పద్ధతితో ఖర్చు తక్కువ..

శాయంపేట: వరి సాగులో నాటువేసే పద్ధతి కాకుండా వెదజల్లే పద్ధతితోనే తక్కువ ఖర్చులు అవుతాయని మండలంలోని రైతులు అంటున్నారు. ఈ ఏడాది మండల వ్యాప్తంగా 50 శాతం రైతులు వెదజల్లే పద్ధతిలో వరిసాగు చేస్తున్నారు. 110 రోజుల్లో పంట చేతికి వస్తుండడంతో రైతులందరూ వెదజల్లే పద్ధతి వైపు ఆసక్తి కనబరుస్తున్నారు. వరి విత్తనాలను సంచిలో పోసి నాన పెట్టడంతో ఐదు రోజుల్లో మొలకలు వస్తాయని, వీటిని పొలంలో వెదజల్లుతారని రైతులు తెలుపుతున్నారు. వెదజల్లే పద్ధతిలో నాట్లు వేయడానికి కూలీల ఖర్చు తగ్గుతుందని, 110 రోజుల్లోనే పంట చేతికి వస్తుందని, ఎకరాకు 12కిలోల విత్తనాలు సరిపోతాయని సూచిస్తున్నారు.

‘చల్లా’ తోనే అభివృద్ధి

ఆత్మకూరు: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృషితో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని వైస్‌ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు తూము ద్వారా నీటిని విడుదల చేశారు. పెద్ద చెరువు నీటితో 800 ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. రాయకుంటలోకి నీరు చేరుతుందని, రైతులకు పంటసాగుకు నీటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంగాల స్వాతిభగవాన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అంకూస్, వార్డు సభ్యులు రేవూరి ప్రవీణ్‌రెడ్డి, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు వద్దు

కమలాపూర్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని, తక్కువ బడ్జెట్ కేటాయిస్తూ ప్రజలను మోసం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే రాబోయే రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు నకీర్త ఓదెలు మాట్లాడుతూ పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి రూ.5 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా జేరిపోతుల శిరీష, ప్రధాన కార్యదర్శిగా గొల్ల మహేందర్, సహాయ కార్యదర్శిగా ఎండీ నవీనబేగం, కోశాధికారిగా మాసు ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఇసంపెల్లి శంకర్, చిగురు రవి, జక్కు మహేష్, ముద్రకోల ఉప్పలమ్మలను ఎన్నుకున్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలు..

ధర్మసాగర్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభించినట్లు ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమామహేశ్వర్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ధర్మప్రకాష్ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఆదివారం, సెలవు రోజుల్లో మాత్రమే క్లాసులు ఉంటాయని, వార్షిక పరీక్షల్లో ఐదు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయని తెలిపారు. పదవ తరగతి పూర్తికాగానే ఇంటర్మీడియట్ చదువుకోవచ్చని, ఆ తర్వాత ఈ సర్టిఫికేట్‌తో ఉన్నత విద్యనభ్యసించవచ్చునని అన్నారు. రెగ్యూలర్‌గా చదువలేనివారు, చదువు మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మహిళలకు అండగా సర్వోదయ సంస్థ

కమలాపూర్: మహిళలు ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేందుకు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అండగా ఉంటుందని ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. నాబార్డ్, సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో ఆహార ఉత్పత్తుల తయారీలో శిక్షణ పొందిన మహిళలు సరిత, రమ్య, మౌనిక, పద్మలు కమలాపూర్‌లో నెలకొల్పిన కాకతీయ రుచులు ఫుడ్ స్టాల్‌ను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు తమ నైపుణ్యాలు పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అనంతరం శ్రీరాములపల్లిలో నాబార్డు వ్యవసాయ పథపకం దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ కట్కూరి విజయ, ఐకేపీ సీసీ మౌనిక, సంస్థ ప్రతినిధులు కవిరాజ్, ఇందిర, అక్తర్, నరేష్, తిరుమల, వీఓ అధ్యక్షుడు పాల్గొన్నారు.

పరకాల: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



దామెరలో..



ఐనవోలులో..



రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్‌ఎస్

పరకాల: తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం స్థానిక బస్టాండ్ కూడలిలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేపట్టి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్‌ఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసుల జోక్యంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, దళిత బంధు కన్వీనర్ సోదా రామకృష్ణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు రజనీ, రాము, మొగిళి, సంపత్, రాజు, మార్క ఉమాదేవి పాల్గొన్నారు.

దామెర: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అవసరం లేదని, 3 గంటలు సరిపోతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాము, ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, యూత్ అధ్యక్షుడు మెంతుల రాజు, నాయకులు బత్తిని రాజు, శంకర్, గడ్డం సదానందం, మంతుర్తి రాకేష్ పాల్గొన్నారు.

ఐనవోలు: ఉచిత కరెంట్ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం నిరసనలు చేపట్టారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నినాదాలు చేశారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులపై వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తు బుధవారం మండల కేంద్రంలోని హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. అలాగే భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆయా కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్‌ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, మాసిపెద్ది బాస్కర్‌రావు, నాయకులు తంగెడ మహేందర్, కుర్ర సాంబమూర్తి, గుండా ప్రతాప్‌రెడ్డి, ఎల్తూరి స్వామి, వినయ్‌గౌడ్, చిట్టిగౌడ్, ఎంపీపీ జక్కుల అనీత, జడ్పీటీసీ వంగ రవీందర్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ ధర్నా చేపట్టి రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

కమలాపూర్: రైతులకు ఇస్తున్న ఉచిత కరెంటుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను మండలంలోని శంభునిపల్లి బుధవారం దగ్ధం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ పేరాల సంపత్‌రావు, మాజీ ఎంపీపీ లాండిగె లక్ష్మణ్‌రావు, బీఆర్‌ఎస్ శ్రీకాంత్, తిరుపతిరెడ్డి, పల్లె సమ్మిరెడ్డి, మాటం అశోక్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్కతుర్తిలో..



ఆత్మకూరులో..



కమలాపూర్‌లో..

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



దామెర: జీపీ సిబ్బందికి సంఘీభావం తెలుపుతున్న వెంకట్రామ్ రెడ్డి



ఐనవోలులో..

దామెర: గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది, ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకట్రామ్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీపీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మెలో బుధవారం ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఐనవోలు: సమ్మెలో భాగంగా బుధవారం జీపీ సిబ్బంది అర్ధనగ్న ప్రదర్శనతో తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. కాగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్, బీఎస్పీ వర్ధన్నపేట అడిషనల్ ఇన్‌చార్జ్ రవికుమార్‌లు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మహేందర్, సునీల్, చిరంజీవి, సంపత్, రాజు, రహీం, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కమలాపూర్: డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం ఏడో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. జీపీ కార్మికుల సమ్మెకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు నద్దునూరి ప్రసాద్, ఇసంపెల్లి భూమయ్య, పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఇసంపెల్లి అయిలయ్య, అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మె బుధవారంతో ఏడో రోజుకు చేరుకుంది. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల కేంద్రాల్లో మండల ప్రజాపరిషత్ కార్యాలయాల ముందు చేపట్టిన సమ్మెకు ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జక్కు రాజ్‌గౌడ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి శనిగరం రాజ్‌కుమార్, గుడెల్లి లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, రవీందర్‌రావు, సునీల్, రమేష్, కుమారస్వామి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



కమలాపూర్‌లో..



ఎల్కతుర్తిలో..

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



కళాజాతలో మాట్లాడుతున్న ఎస్సై రాజేందర్

దామెర: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై ముత్యం రాజేందర్ సూచించారు. మండలంలోని ఊరుగొండలో పోలీస్ కళాబృందం కళాకారులు పలు సాంఘీక రుగ్మతలపై బుధవారం రాత్రి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ఆపద సమయంలో ఉన్న ప్రతి ఒక్కరూ డయల్ 100కు ఫోన్‌చేసి సాయం పొందాలని అన్నారు. గ్రామంలో వీధివీధిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలను అరికట్టాలని కోరారు. యువత గుట్కా, సిగరేట్, గంజాయి వంటి మత్తు పదార్థాలరకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఏఎస్సైలు రాజు, సిద్దయ్య, కళాబృదం ఇంచార్జ్ ఏఎస్సై నాగమణి, కళాకారులు విలియమ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజు, చిరంజీవి, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే సమస్య పరిష్కారం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

ఐనవోలు: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ మార్నేని మధుమతి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా జెడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ, హార్టికల్చర్ అధికారుల సమన్వయ లోపంతో రైతులు నష్టపోతున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. స్త్రీనిధిలో అవకతవకలు జరగడంతో పాటు మండల సమాఖ్యలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయని వాటిపై విచారణ జరిపించాలని కొందరు సభ్యులు కోరారు. గర్మిళ్లపెల్లి రెవెన్యూ పరిధి ఐనవోలులో ఉండగా, పోలీస్ పరిధి జఫర్‌ఘడ్, నియోజకవర్గం స్టేషన్ ఘణపూర్ పరిధిలో ఉండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని, మండల సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

సమ్మెలో సిబ్బంది.. వంట గదిలో ఉపాధ్యాయులు



దామెరలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఉపాధ్యాయులు

దామెర: 18 నెలలు పెంచిన వేతనంతో పాటు బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు ఉపాధ్యాయులు, సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. కార్మికులు వారం రోజుల ముందే సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. దీంతో దామెర పాఠశాలలో ఉపాధ్యాయులు, అటెండర్‌తో కలిసి వంటచేసి విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నారు.

చెత్తను తొలగించిన పంచాయతీ సిబ్బంది



ఎంపీడీఓ కార్యాలయంపై చెత్తా చెదారాన్ని, తొలగిస్తున్న ఎంపీపీ, ఉపసర్పంచ్, సిబ్బంది

శాయంపేట : మండల మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని పంచాయతీ సిబ్బంది బుధవారం తొలగించారు. ఈనెల 14వ తేదీన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ గండ్రజ్యోతిలు హాజరు కానున్న నేపథ్యంలో పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సూచన మేరకు పనులు చేశామన్నారు. కార్యాలయ ఆవరణలోని పిచ్చి మొక్కలను, బిల్డింగ్‌పై ఉన్న చెత్తా, చెదారాన్ని తొలగించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రత్నాకర్, బీఆర్‌ఎస్ నాయకులు మోహన్, పాపయ్య, చిరంజీవి, గాజే రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం



చెక్కులు పంపిణీ చేస్తున్న గండ్ర జ్యోతి

శాయంపేట : నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని వరంగల్ జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని శాయంపేట, పత్తిపాక గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ. 3లక్షల 74వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సీఎంఆర్ఎఫ్ పథకం వరంగా నిలుస్తుందన్నారు.

పరామర్శ..

మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన మంద సమ్మయ్య, కోగిల రవీందర్, పత్తిపాక గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి చిన్నగురువారెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పలు మృతుల కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జిల్లా సాధనకు ప్రాణత్యాగానికైనా సిద్ధం



జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

పరకాల: అమరుల జిల్లాగా పరకాలను సాధించేందుకు ప్రాణత్యాగానికైన సిద్ధమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. పరకాల ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమరణ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా సాధన సమితి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మండల స్థాయి ప్రాంతాలు జిల్లాలుగా మారిన అన్ని రంగాలకు పెద్ద దిక్కుగా ఉండే పరకాలకు మాత్రం అన్యాయమే జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రం కోసం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలకు అన్ని రంగాల వ్యాపారస్తులు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు తెలుపాలని కోరారు. జిల్లా సాధనకు ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, పరకాల పట్టణ ఇన్‌చార్జ్ మేకల రాజవీర్, ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, నాగెల్లి రంజిత్, పాలకుర్తి తిరుపతి, పరకాల, నడికూడ మండల అధ్యక్షులు పుట్ట రవీందర్, గోగుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

రెడ్డి సంఘం జేఏసీ మండలాధ్యక్షుడిగా హరికృష్ణరెడ్డి



ఐనవోలు: మండల కేంద్రంలో బుధవారం రెడ్డి సంఘాల జేఏసీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతలపూరి హరికృష్ణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వరంగంటి యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భూపతి రాకేష్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా జన్నపురెడ్డి మహిపాల్‌రెడ్డి, మల్లాడి వీరారెడ్డి, కోశాధికారిగా జన్నపురెడ్డి రాజిరెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా దాసరి సందీప్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బొమ్మినేని రాకేష్‌రెడ్డి, లింగమల్ల రాంచంద్రారెడ్డి, సలహాదారులుగా వడియాల భూపాల్‌రెడ్డి, బీరం యాదవరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా చిల్పూరు విజయ్‌పాల్‌రెడ్డిలను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్

ములుగు రూరల్: ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొట్టిన సంఘటన గోవిందరావుపేట మండలం చల్వాయి సమీపంలో బుధవారం రాత్రి 10.40 సమయంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన సృజన్, శ్రీహన్స్‌లు ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై ఏటూరునాగారం నుంచి హనుమకొండ వైపునకు వెళ్తుండగా చల్వాయి సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో సృజన్ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీహన్స్‌కు తీవ్రగాయాలు కావడంతో ములుగు ఏరియా ఆస్పత్రికి 108 వాహనంలో తరలించామని తెలిపారు.

రేవంత్ మాటలను వక్రీకరించడం సిగ్గు చేటు



ఐనవోలులో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



ఆత్మకూరులో..



ఎల్కతుర్తిలో..

పరకాల: ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ నాయకులు వక్రీకరించారంటూ పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు నిరసన ర్యాలీ చేపట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్‌ఎస్‌పార్టీ ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్, మండల నాయకులు ఒంటేరు రాంమూర్తి, రాంచందర్, కిష్టయ్య, రాజేశ్వర్‌రావు, రఘు నారయణ, నాగరాజు, సుమన్, సంపత్, అలీ, వేణు, రవికుమార్ తదిరులు పాల్గొన్నారు.

ఐనవోలు: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించి విషప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. దీనికి నిరసనగా మండల కేంద్రంలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమెరికాలోని తానా సభల్లో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని బీఆర్‌ఎస్ పార్టీ వక్రీకరించడం హేయమైన చర్యన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్, నాయకులు కూస చిరంజీవిరెడ్డి, మేటి చిరంజీవి, కొత్తూరు సునీల్, ఎలిషా, సాంబయ్య, భాస్కర్, సంపత్, మీర్‌మహ్మద్, రాజు, సుమన్, వెంకన్న, మల్లేశం పాల్గొన్నారు.

ఆత్మకూరు: రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ అన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించారని ఆరోపిస్తూ మండల కేంద్రంలో బుధవారం ధర్నా చేపట్టి బీఆర్‌ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి అలువాల రవి, కిసాన్‌సెల్ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, సర్పంచ్ రవికుమార్, నాయకులు బరుపట్ల కిరీటి, కోల రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత కరెంట్‌పై చేసిన వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ పార్టీ కుట్రపూరితంగా వక్రీకరిస్తుందని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సంతాజీ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని హనుమకొండ, కరీంనగర్ ప్రధాన రహదారిపై ఆ పార్టీ నాయకులతో కలిసి ధర్నా, రాస్తారోకో నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అదే విధంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ దాట్ల రాముడు, హింగె శ్రీకాంత్, మండ సుమన్‌గౌడ్, భాస్కర్, కిషన్, సుష్మ, హింగె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దామెర: టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం చేయడం మానుకోవాలని పీసీసీ సభ్యులు, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి నిరసనగా మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సీఎం కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవాచేశారు.

హాజరుశాతం తగ్గకుండా చూడాలి

ఐనవోలు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం తగ్గకుండా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కథల, పాఠ్య పుస్తకాలను చదివించారు. అదే విధంగా విద్యార్థుల హాజరు నమోదు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, తొలి మెట్టు ప్రగతి రిజిస్టర్, టీఎల్ఎం మెటీరియల్, ఉచిత బట్టలు, పాఠ్య పుస్తకాల పంపిణీకి సంబంధించిన వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందున ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, బీమళ్ల సారయ్య, మహేందర్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.